అంగరంగ వైభవంగా

# ఆస్కారుల పండగ

## ఆనోరా మూవీకి అవార్డులు పంట
## అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక

లాస్‌ఎంజిల్స్, మార్చి 3 : యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది.



2వ పేజీలో...



2వ పేజీలో...

## గుజరాత్‌లో ప్రధాని మోడీ
# పర్యటన
## గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

గాంధీనగర్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3 : ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

# కృష్ణాజలాల్లో తెలంగాణకు అన్యాయం



- -కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి
- -తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- -కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- -బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- -గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- -కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సిఎం రేవంత్ భేటీ
- -పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చి3 : కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## మహిళా బిల్లు రావడంలో
# కాంగ్రెస్ పాత్ర శూన్యం

- 8న హామీలు అమలు చేయకపోతే
 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు
- కోటీమంది మహిళలను కోటీశ్వరులను
 చేస్తామని మాటెటుపోయింది..?
- బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత

# త్వరగా పిల్లలను కనాలి..



జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

2వ పేజీలో...

## కరోనా కన్నా డేంజర్..
# వైరస్ కాంగ్రెస్..



-చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ
-సీఎం రేవంత్ తప్పిదాల వల్ల పడిపోయిన వృద్ధిరేటు
-మాజీ మంత్రి కేటీఆర్

2వ పేజీలో...





2వ పేజీలో...

## కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల
# ఓట్ల లెక్కింపు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: ఏపీ, తెలంగాణలో హెూరాహెూరీగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్యానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహారీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి- మనభవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతాం.



4వ పేజీలో...

## రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో
# ప్రహారీల నిర్మాణం

- 3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం
- మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం

గ్రాడ్యుయేట్ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. గుంటూరులోని ఏసీ కాలేజీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఏలూరులోని సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఆంధ్రా యూనివర్శిటీ ఈఈఈ బిల్డింగ్ లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ స్టార్ట్ కానుంది. మూడు అంచెలుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుండగా ఫలితం తేలడానికి 10 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించాల్సిన వస్తే.. ఫలితం మరింత ఆలస్యం కావొచ్చు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే విజేత ఎవరో తేలితే.. సాయంత్రం 4 గంటలకే కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అభ్యర్థి నుంచి ఈ ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈ క్రమంలో అభ్యర్థులు సాధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల జాబితాను తయారు చేస్తారు. ఇలా చివరి అభ్యర్థికి రెండో ప్రాధాన్యత ఎవరికి వేశారనే ఓట్లను లెక్కించి ఆ ఓట్లను ఆయా అభ్యర్థుల ఖాతాలో వేస్తారు. ఇలా కింద నుంచి పై వరకు ఇదే తరహాలో లెక్కించి, ఈ ఓట్లను వారికి కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్? చేస్తూ వెళతారు. ఒకవేళ రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ మెజార్టీ ఓట్ల మార్కుకు ఏ అభ్యర్థి చేరకపోతే మూడో ప్రాధాన్యత ఓట్లను లెక్కించి ఆ అభ్యర్థులకు ఖాతాలో వేస్తారు. అప్పటికీ ఫలితం తేలకపోతే నాలుగో ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కిస్తారు. ఇలా మెజారిటీ మార్కు సంఖ్యను ఏదో ఒక అభ్యర్థి చేరేవరకు ఎలిమినేషన్?ప్రక్రియ సాగుతుంది. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటముల్లో మొదటి ప్రాధాన్యంతో పాటు ఇతర ప్రాధాన్యత ఓట్లు కూడా చాలా కీలకం అవుతాయి.

నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

# కరోనా కన్నా డేంజర్.. వైరస్ కాంగ్రెస్..

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి3: సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

మొదటిపేజీ తరువాయి...



# మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి3: మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంనటే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

మొదటిపేజీ తరువాయి...

రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# త్వరగా పిల్లలను కనాలి

మొదటిపేజీ తరువాయి...

చెన్నై, యదార్థవాది ప్రతినిధి, మార్చి3: లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు వేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల



కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కృష్ణాజలాల్లో తీరని అన్యాయం

మొదటిపేజీ తరువాయి...

అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మిడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారులంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట్పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్ఠంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నకుంటారు.



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): జాతీయ భద్రతా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 4న నిర్వహించబడుతుంది. భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. పారిశ్రామిక కేంద్రమైన ముంబైలో 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలమీద చర్చ జరిగింది. ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్వర్తించుకునేలా చేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. జాతీయ భద్రతా దినోత్సవం నిర్వహణ బాధ్యతను నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీసుకుంటుంది. భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. పని వద్ద మరియు దాని చుట్టూ ఉన్న కమ్యూనిటీలలో భద్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతీయ భద్రతా దినోత్సవం/భద్రతా వారోత్సవాల ప్రచారం ద్వారా అన్ని రంగాలలో భద్రతా అవగాహనను వ్యాప్తి చేస్తారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు శ్రీపాద రావు



పెద్దపల్లి, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు, అజాత శత్రువుగా స్వర్గీయ శ్రీపాద రావు ఉన్నారని పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషనవేన సురేష్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో శ్రీపాదరావు చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడ భూషనవేణ సురేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకురి అవినాష్, టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రటరీ భూషనవేణ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పనిచేశారన్నారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసన సభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు.రాష్ట్రానికి ఎనలేని సేవచేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరుగాంచారన్నారు. మంథని నియోజకవర్గంలో రోడ్లు, మంచినీటి సౌకర్యం, కాళేశ్వరం దేవాలయానికి రోడ్డు మార్గం అభివృద్ధి చేశారని తెలిపారు.శ్రీధర్ బాబు కృషిని ప్రశంసించిన నాయకులు శ్రీపాదరావు తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ప్రశంసించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించి సాగు,తాగునీటి కొరత తీర్చారని కొనియాడారు. శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, ఎరుకల రమేష్, నెట్టెట్ల కుమార్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తుల మనోహర్ రావు, కాంగ్రెస్ నాయకులు కొండి సతీష్, తూముల శ్రీనివాస్,దేవరకొండ రాజు, బొడ్డుపల్లి సంపత్, జడల సురేందర్,సంతోష్, కళ్యాణ్, నదీమ్, తిరుమల్ రావు, రేగుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఐజి మేడం...జెరంతా...!

# ఎస్ ఆర్ ఓ లను నియంత్రించండి

వరంగల్, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: " కంటిచూపుతో మనం గమనిస్తే వాడు చేతులతో దోసుకుపోతాడు " అన్న సామెతకు అద్దం పెట్టేలా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ల పరిస్థితి తయారైందని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో పనిచేసిన సబ్ రిజిస్టర్లు పలు అవినీతి శ్రేష్టలతో విసిగి చెందిన ప్రభుత్వం వేరే జిల్లాకు చెందిన సబ్ రిజిస్ట్రార్లను వరంగల్ జిల్లాకు బదిలీలలో భాగంగా తెచ్చిన విషయం తెలిసింది జిల్లాలోని సబ్ రిజిస్ట్రర్ల చేతివాటం మూలంగా కార్యాలయానికి వచ్చే వారి జేబులు ఖాళీ అవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు డిఐజి మేడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు వచ్చిన కొత్తలో వలె లేరని ముదిరి పోయారని స్థానికులు బహిరంగంగా అంటున్నారు గడిచిన రెండు మూడు నెలలుగా వరంగల్ జిల్లాలోని వివిధ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీ తికి మూలవిరాట్ లుగా మారిపోయాయని వారిని నియంత్రణలో ఉంచకపోతే ఆయా ప్రాంతాలలోని ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇటీవల హన్మకొండ , వరంగల్ ఫోర్ట్ , నర్సంపేట , బిందేవరపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులపై అవినీతి ఆరోపణలు ఇటు అధికారులను ప్రజలను కలవరానికి గురిచేస్తుంది ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా కార్యాల యానికి వివిధ పనుల రీత్యా వచ్చే వారి వద్ద నుండి నిబంధన విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసి సబ్ రిజిస్టర్లు లక్షల్లో అవినీతి సొమ్మును కాజేశారని జిల్లాలో పుకార్లు షికారు చేస్తున్నాయి జిల్లా రిజిస్టర్ వరంగల్ జిల్లా స్టాంపులురిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ వీరిపై చర్యలు తీసుకొని మిగతా వారిని అదుపులో పెట్టే ఉంటే బాగుండు అన్న అభిప్రాయాన్ని జిల్లా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు చర్యలు నామమాత్రంగా ఉండటంతో తమకు అధికారు ల అండదండలు ఉంటున్నాయి అన్న భరోసాతో మరిన్ని తప్పులకు సబ్ రిజిస్టర్లు పాల్పడుతున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి

అసెస్మెంట్ లో ఆగని ఆంమ్దాని: గతంలో వరంగల్ జిల్లా లో పనిచేసిన సబ్ రిజిస్టర్లు సర్కిలర్ 257 వ్యతిరేకంగా అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసి లక్షల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు జోరుగా వినిపించాయి ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సంబంధిత శాఖ మంత్రి ప్రోత్సాహంతో సొంత జిల్లాలో సబ్ రిజిస్టర్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణల కారణంగా వరంగల్ జిల్లాకు ఖమ్మం జిల్లా కరీంనగర్ జిల్లా నుండి సబ్ రిజిస్టర్ లను బదిలీపై తెచ్చినా విషయం తెలిసిందే. వరంగల్ ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు అసెస్మెంట్ రిజిస్ట్రేషన్లలో అందిన కాడికి అందినంత అన్న చందంగా ఖాళీ చేతులతో వచ్చి నిండు జేబుతో వెళ్తున్నారన్న ప్రచారంజిల్లాలో జోరుగాసాగుతుంది బరితెగించిసబ్ రిజిస్టర్లు కార్యాలయానికి వచ్చినవారిని ఎన్నో విధాలైన కొర్రీలుపెట్టితిరిగి పంపడం తో చేసేదేమీ లేక దళారులను ఆశ్రయించి సబ్ రిజిస్ట్రార్లకు కాసుల పంట పండిస్తున్నారు అన్న అభిప్రాయం జిల్లా ప్రజల్లో వ్యక్తం అవుతుంది గ్రామాలలోని పట్టణాలలోని పాత గృహాలకు పర్మిషన్ల పేరుతో సబ్ రిజిస్టర్లు సూచనలు చేసి పంపడంతో అక్రమ పద్ధతుల్లో పర్మిషన్లు సంపా దించి సబ్ రిజిస్టర్లకు దోచిపెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి అసెస్మెంట్ రిజిస్ట్రేషన్లు చేసినప్పటికీ ఆయా సబ్ రిజిస్టర్లు



ఒక్కో రోజులు లక్షల్లో ఆదాయాన్ని సంపాదించుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి నియంత్రణ లేకపోతే అసలుకే మోసం : వరంగల్ ఉమ్మడి జిల్లాలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న వారి పట్ల స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు వరంగల్ జిల్లా రిజిస్టర్ పర్యవేక్షణలోపించినట్లయితే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పోయిన వాళ్లకంటే వీళ్లేమి తక్కువ కాదన్న విమర్శలు జిల్లాలో వినిపిస్తున్నాయి చాప కింద నీరుల వివిధ జిల్లాల నుంచి వచ్చిన సబ్ రిజిస్టర్ లా అవినీతి బాగోతం కొనసాగుతుందని పలువురు విమర్శిస్తున్నారు సబ్ రిజిస్టర్లు అవినీతిని నియంత్రించడంలో గట్టి పట్టుదలతో ఉన్న స్టాంపులు రిజిస్ట్రేషన్ విశాఖ డిఐజి ప్రత్యేక చొరవ తీసుకుంటే జిల్లాలో పనిచేస్తున్న నియంత్రణలో ఉంచడం సాధ్యమైనంత అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

## ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం చాలు

అమరావతి, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: భవన నిర్మాణదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది...ఇకపై 18 మీటర్ల లోపు లేదా ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం ఇస్తే సరిపోతుంది...టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి అవసరం లేకుండానే భవన నిర్మాణాలకు పర్మిషన్ వచ్చేస్తుంది...కాకపోతే భవన యజమానులు రిజిస్టర్డ్ ఎల్ టీపీలు,ఇంజినీర్లు లేదా ఆర్కిటెక్ట్ ల సమక్షంలో సరైన పత్రాలు సమర్పించి స్వీయ ధృవీకరణ(అఫిడవిట్)ఇవ్వాల్సి ఉంటుంది...దీనికి సంబంధించి గత నెలలోనే భవన నిర్మాణ అనుమతులకు కొత్త విధానం అమల్లోకి తీసుకొస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది...భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను త్వరితగతిన జారీ చేసేలా ఈ కొత్త విధానాన్ని సర్కార్ అందుబాటులోకి తీసుకొచ్చింది...సెల్ఫ్ సర్టిఫికేషన్ ద్వారా నిర్మాణాలకు అనుమతులిచ్చేందుకు అవసరమైన సాఫ్ట్ వేర్ ను ఒఖఆఖఓా పోర్టల్ లోకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ విధానం ఆమోదం పొందిన లేఅవుట్లు,గ్రామ కంఠం,సర్కులేషన్ ప్లాన్లు ఉన్న ప్రాంతాలు,1985 కు ముందు నిర్మించిన భవనాల పునర్మిణానానికి ఉపయోగపడుతుందని మంత్రి చెప్పారు.

పెద్దపల్లి, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: మండలంలోని పెద్దకల్వలకు చెందిన గీత కార్మికుడు భూషణవేణ రాజయ్య తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అతనిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు కోరుతున్నారు. గత నెల 25న తాటి చెట్టు ఎక్కుతుండగా జారి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రాజయ్యను సోమవారం కుటుంబ సభ్యులు ఇంటికి తరలించారు. గీత వృత్తి చేయలేని స్థితిలో ఉండడంతో కుటుంబం పోషణ భారంగా మారిందని, ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని రాజయ్య వేడుకుంటున్నారు.

## ఎల్ఆర్ఎస్ 25 శాతం తగ్గింపు రాయితీ ని వినియోగించుకోండి

**-మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్**



మంథని, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: తెలంగాణ ప్రభుత్వము ప్రకటించిన ఎల్ఆర్ఎస్ రుసుము 25 శాతం తగ్గింపు రాయితీ, మార్చ్ 01 నుండి మొదలు కొని మార్చి, 31 వరకు కలదని మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ తెలిపారు. 2020 సంవత్సరములో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31 మార్చి 2025 లోగా పూర్తి ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలన్నారు. మరిన్ని వివరాలకు హెల్ప్ లైన్ నెం: 9014609713 సంప్రదించలన్నారు. ఇట్టి అవకాశాన్ని వెంటనే వినియోగించుకొని మీ యొక్క ప్లాటును క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు

## కేయూ దూరవిద్య అడ్మిషన్లకు చివరి తేదీ ఈనెల 25

**దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య బి.సురేష్ లాల్**



గోదావరిఖని, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ , డిప్లమా కోర్సులు ,లైబ్రరీ సైన్స్,మాస్టర్ ఆఫ్ జెర్నలిజం. హెచ్ఆర్ఎం. సైకాలజీ,డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ, యోగ,పీజీలో సైన్స్ కోర్సులు. మార్చి 25 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య బి.సురేష్ లాల్ ఒక ప్రకటనలు తెలిపారు డిగ్రీ పీజీ అడ్మిషన్లు .ఆఫ్లైన్లో, ఆన్లైన్లో కూడా అవకాశం కలదని తెలిపారు. గోదావరి ఖనిలోని సింగరేణి ఉద్యోగస్తులకు,ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఉద్యోగులకు మంచి అవకాశం కలదని పేర్కొన్నారు. మిగతా వివరా లకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8341385000. సంప్రదించగలరని తెలిపారు. అలాగే మంచిర్యాల,లక్షట్ పేట్,శ్రీరాంపూర్,మందమరి,పెద్దపెల్లి, సుల్తానాబాద్, మంథని వారికి కూడా సువర్ణ అవకాశమని తెలిపారు.

## వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోండి..

జమ్మికుంట, యదార్థవాధి, ప్రతినిధి, మార్చి 3: రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో,మండలాల్లో,హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. గ్రామాల్లో బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని, వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు...

రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ పంచాయతి రాజ్ పోలీస్ రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే



వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మైనింగ్ ఎడి జయరాజు టిజిఎండిసి పిఓ శ్రీకాంత్ డిపిఓ నారాయణ రావు ఇరిగేషన్ ఈ ఈలు పరశురాం యాదగిరి తిరుపతి ఆర్డిఓ రవి అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

ఆవిష్కరించి మాట్లాడారు. 2011 మార్చి 10న సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తి దండెత్తిన రోజు అని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో పోలీస్ బూట్ల చప్పులతో తుపాకి తూటాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించిన రోజని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారులకు 30,వేల గౌరవ భృతి ప్రతినెల ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మిలియన్ మార్చ్ లో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్, పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మిలియన్ మార్చ్ కి తెలంగాణ ఉద్యమకారుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్, కె, యూసుఫ్ షరీఫ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృనాయక్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి శెట్టి అంజయ్య, ప్రధాన కార్యదర్శి భారీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, మర్చి 3: దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవధ్వజ పునర్ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహ భాషణ ము చేశారు. మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామస్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని, వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు కళాన్యాసం, కళా హెూమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి,




కలశోద్వాసన మహాధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి,దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, మర్చి 3: జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్పాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని, పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రాలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్ లైటింగ్ వంటి ఏర్పాటు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందే చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, మర్చి 3: జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మిడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు సూర్యాపేటలో 13 పరీక్ష కేంద్రాలు, కోదాడలో 8, నడిగూడెం లో 2,హుజూర్నగర్ లో 2,మఠంపల్లి లో 1,నేరేడుచర్ల లో 1, తిరుమలగిరి లో 2, తుంగతుర్తి లో 2, ఆత్మకూరు (ఎస్ ) మండలంలో 1 పరీక్ష కేంద్రం జిల్లాలో మొత్తం 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక్క రోజు ముందుగానే చూసుకోవాలని అలాగే ప్రతిరోజూ పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందుగానే చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.



# గోరంట్ల ఆసక్తికర వ్యాఖ్యలు




- ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- ఇప్పటివరకు దక్కని మంత్రి పదవి
- తనకేమీ అసంతృప్తి లేదన్న గోరంట్ల
- ఎన్టీఆర్ విధేయుడ్ని, చంద్రబాబు వ్యతిరేకిని అనే వాదనలో నిజం లేదని వెల్లడి

రాజమండ్రి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: టీడీపీలో తానే అందరికంటే సీనియర్ అని, మంత్రి పదవి దక్కనందుకు తనకేమీ బాధలేదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజకీయపరంగా చూస్తే చంద్రబాబు తనకంటే సీనియర్ కావొచ్చేమో కానీ, టీడీపీలో మాత్రం చంద్రబాబు కంటే తానే సీనియర్ అని వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రారంభమైంది 1982లో అని, అప్పటినుంచి తాను పార్టీలో ఉన్నానని వివరించారు. పదవి ఇచ్చినా, ఇవ్వకపోయినా పార్టీ కోసం నిలబడ్డానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. మొన్నటి ఎన్నికల తర్వాత మంత్రి పదవి ఇస్తారేమోనని ఆశించాను.. కానీ ఇవ్వలేదు. వివిధ సమీకరణాలో, ఇంకేమైనా సామాజిక కారణాలో... నాకనవసరం. అంతమాత్రాన అసంతృప్తి చెందాల్సిన పనిలేదు. నా పని నేను చేసుకుంటూ పోతాను. నేను మొదటి నుంచి ఎన్టీఆర్ భక్తుడ్ని. రామారావు గారి కోసం ఆఖరుదాకా ఉన్నాను... ఉంటాను కూడా. 1996లో రామారావు గారి కోసం పోరాటం చేశాను. ఆ తర్వాత చంద్రబాబు పిలుపు మేరకు మళ్లీ టీడీపీలోకి వచ్చాను. అప్పటి నుంచి పార్టీలో బీఫారాలు ఇస్తున్నారు... గెలుస్తున్నాను... అలా జరిగిపోతూ ఉంది" అంటూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వివరించారు. రామారావుకు విధేయుడ్ని, చంద్రబాబుకు వ్యతిరేకిని అనే ముద్రతో మంత్రి పదవి ఇవ్వడంలేదు అనే వాదనలో నిజం లేదు అని స్పష్టం చేశారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇప్పటివరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తొలిసారిగా 1983లో గెలిచారు. మొత్తం 11 సార్లు పోటీ చేసిన ఆయన నాలుగు పర్యాయాలు మాత్రం ఓటమి చవిచూశారు.

# పంటలకు సాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి






సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3 : రానున్న 10 రోజులు పంటలకు సాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటలకు సమృద్ధిగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఐడిఓసి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్, ఉద్యాన, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేసవిలో పంటల ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలన ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని, ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఇరిగేషన్ ఈఎన్సీ హరిరామ్, వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి...

డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టివీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మెల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో కలిసి రంజాన్ మాసం పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్%డ%బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని, మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏమైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో ఆర్డీఓలు మెదక్ ఆర్డిఓ రమాదేవి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్మల నాయక్ మునిసిపల్ కమిషనర్స్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదు పై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ దులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి.

## – కేసుల విచారణ నివేదికలను రూపొందించడంలో రైటర్ల పాత్రే కీలకం
## – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెండవ దశ శిక్షణలో భాగంగా నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణ ఇచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం,కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చున్నారు.మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు.జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు,వివిధ నేరస్థలాలు సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నవోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్, సిబ్బంది ఉన్నారు.

# టిడిపీలో మాత్రమే మహిళలకు అత్యధిక ప్రాధాన్యత

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: ఎన్టిఆర్ భవన్‌లో సోమవారం తెలుగు మహిళల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం కార్యక్రమ ఏర్పాట్లు, మహిళా నాయకత్వం బలోపేతంపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు మహిళలు తమ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు కల్పించి మహిళా సాధికారతకు పాటుపడ్డ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. చంద్రబాబు గారు 5 లక్షల మహిళా సంఘాలను ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేశారని అన్నారు. మొట్ట మొదటిసారిగా ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లుగా మహిళలను నియమించడం, ఇండ్ల స్థలాలను మహిళల పేరిటే ఇవ్వడం వంటి మహిళా ప్రాధాన్యత కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు చేపట్టడం జరిగిందని అన్నారు. శ్రీమతి నారా భువనేశ్వరి గారు ఎన్టిఆర్ ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్యం, ప్రకృతి వైపరిత్యాలలో బాధితులను ఆదుకోవడం వంటి సేవా కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గూడూరులో ఆక్సిజన్ ప్లాంట్‌ను ఎన్టిఆర్ ట్రస్ట్ తరపున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తలసేమియా బాధిత పిల్లల కోసం ఇటీవల విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ ను ట్రస్ట్ తరపున విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతాన్ని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు గారిదని అన్నారు. లండన్ లో జన్మించిన అనిబిసెంట్ భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని మహిళా హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. అనిబిసెంట్ జాతీయ కాంగ్రెస్ పార్టీకి 1917లో అధ్యక్షురాలు అయిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు గారిని మళ్లీ వస్తున్నారు అని జగదీష్‌రెడ్డి లాంటి మాజీ మంత్రులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలుగు మహిళలు అందరూ ఐక్యంగా పార్టీ కొరకు పని చేయాలని, పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి పద్మావతి, సూర్యదేవర లత, కుర్రా ధనలక్ష్మి, భవనం షకీలా రెడ్డి, ఎం. సుభాషిణి, మాచెర్ల ప్రతిభ, కృష్ణవేణి రెడ్డి, సి. హెచ్. విజయశ్రీ, ఆశాబిందు, ఎం. స్వాతి, ఉప్పలపాటి రాణి, ఝాన్సీ , లక్ష్మి, ప్రమీల, బి. మల్లీశ్వరి, శశిరేఖ, వి. సురేఖ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేటలో సన్‌ఫ్లవర్ కొనుగోలు ప్రారంభం



సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3 : వ్యవసాయ మార్కెట్ కమిటీ సిద్ధిపేటలో సోమవారం సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ యాసంగి 2024-25 సీజన్‌లో సిద్ధిపేట జిల్లాలో 11,193 ఎకరాల్లో సన్‌ఫ్లవర్ సాగు జరిగిందని అంచనా ఉత్పత్తి 7,436.32 మెట్రిక్ టన్నులు ఎంటి ఎస్ గా కాగా, సగటు దిగుబడి 6.64 క్వింటాళ్లు ఎకరానికి నమోదైందని తెలిపారు. ప్రస్తుత సీజన్ అంచనా ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుని, సిద్ధిపేట, హుస్నాబాద్, బేజ్జంకి, గజ్వేల్, తొగుట, చిన్నకోడూరు, అక్కన్నపేట మండలాల్లో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ కేంద్రాలను స్థానిక సహకార సంఘాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి నుండి కార్యకలాపాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులు తమ సన్‌ఫ్లవర్ పంటను కనీస మద్దతు ధర రూ. 7,280/- కు మాత్రమే విక్రయించాలి. ప్రామాణిక నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. రైతులు తమ సన్‌ఫ్లవర్ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎం ఎస్ పీ ధరకు మాత్రమే విక్రయించాలని, వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించకుండా, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం మార్క్ఫెడ్ క్రాంతి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సహకార అధికారి నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి బంగారు పతకం



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: ఆర్చరీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ 2025 పోటీలలో రశ్మిత రెడ్డి సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 రెండవసారి బంగారు పతకం సాదించింది. ఆదివారం సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి, ఆర్చరీ చాంపియన్షిప్లో రెండవసారి, మొదటి స్థానంలో నిలిచి స్థానంలో నిలిచింది. బంగారు పతకాన్ని సాధించి ఈనెల 20 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరుగు నేషనల్ లెవెల్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ డాక్టర్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో ఆర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మిత రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రశ్మిత రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని రెండవసారి బంగారు పతకం సాధించింది. ప్రోత్సహించిన పాప తండ్రి హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. రాబోవు రోజులలో జాతీయస్థాయిలో ఆర్చరీలో బంగారు పతకం సాధించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# దివ్యాంగులకు యూడీఐడీ జారీ



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ (యూడీఐడీ)పై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్, వారి పూర్తి వివరాలు జనరేట్ పోర్టల్ లో నమోదు చేయాలని, దృష్టి, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి, అంగవైకల్యం, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి (యూడీఐడీ) కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నూతనంగా కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడీఐడీ జనరేట్ చేస్తారని వివరించారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులు, పంచాయతీ కార్యదర్శుకు, విఓఏలు , సీసీలు, ఎంపీడీవోలు,ఏడిఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ ప్రక్రియ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు జనరెట్ చేయాలని తెలిపారు. సమావేశంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి, డి.డబ్ల్యా.ఓ.లక్ష్మీరాజం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజియే ఉత్తమా మార్గం




సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. స్వాతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 8న జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని, ఈనెల 8వ తేదీన శనివారం దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. దానిలో భాగంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని మార్గం చూపిస్తుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా భార్యాభర్తల విడాకుల కేసును మినహాయించి మిగతా ప్రతి ఒక్క సివిల్ కేసును రాజీ చేసుకోవడానికి వీలుంటుంది అలాగే నిర్దేశించిన కొన్ని క్రిమినల్ కేసులను కూడా రాజి ద్వారా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన లోక్ అదాలత్ లో 5505 కేసులను మొత్తం 25 వేల కేసులను పరిష్కరించడం జరిగింద, లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజి మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు



నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: దర్పల్లి మండలములోని సీతాయిపేట్ గ్రామములో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు అతి ముఖ్యమైన కార్యక్రమాన్ని గ్రామస్థుల మధ్య (113) సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించనైనది. ఇదే గ్రామములోని లబ్ధిదారులు సుంచు చందన అనే లబ్ధిదారిని ఇంటి నిర్మాణమునకు అధికారులు ముగ్గు పోయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో గృహ నిర్మాణ కార్యాలయ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభు, సహాయక అభియంత సత్యనారాయణ, ఎంపిడిఓ బాలకృష్ణ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలె కాపాడుకుంటాం,, వారి సమస్యల పరిష్కారం కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి ఐ ఎన్ టి యు సి పక్షాన మేము సిద్ధంగా ఉన్నామని ఐ ఎన్‌టియుసి ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఓసిపి త్రీ లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై మేనేజర్ భరత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని సింహభాగం ఉత్పత్తిని అందిస్తున్న ఓసిపి త్రీ కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఓసిపి లోని సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా డంపర్ల యొక్క సస్పెన్షన్లు పూర్తిగాచెడిపోయినందునకార్మికులకు తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయన్నారు. దీంతో కార్మికులు రెగ్యులర్గా డ్యూటీలు సైతం చేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే హాల్ రోడ్ల పరిస్థితికూడా కొంతఇబ్బందిగా మారింద న్నారు. దుమ్ము, ధూళి నివారణకై సరిపడ ట్యాంకర్లను , గ్రేడర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి మిషనరీ కి సంబంధించి క్యాబిన్లకు ఉన్నటువంటి విండోస్ ను, బీడింగ్లను ఏర్పాటుచేసి ఏసీలు పనిచేసేలా చూడాలన్నారు .ఇకపోతే 60 పార్కింగ్ యార్డులో రెస్ట్ సెల్టర్ ను ఏర్పాటు చేయడంతో పాటు డస్ట్ క్లీనర్ యంత్రాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. డ్రిల్ ఆపరేటర్లకు సంబంధించి డ్రిల్లులకు అన్ని విధాల మరమ్మత్తులు చేపించడంతోపాటు వారికి ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కొరత లేకుండా చూడగలరాన్నారు. పేస్ టుకు సంబంధించి సరిపడా మ్యాన్ పవర్ ను కేటాయించాలన్నారు. అన్ని డంపర్లకు షెడ్యూల్ ప్రకారం వాటర్ సర్వీసింగ్ చేపించాలన్నారు. అదేవిధంగా ఓసిపి లోని జనరల్ మజ్దూర్లను ఒక పనికి కేటాయించిన తర్వాత మరొక పనికి కేటాయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫేస్ టు లో కన్వేయర్ ఆపరేటర్లుగా యాక్టింగ్ చేస్తున్న వారిని ప్రమోషన్స్ ఇచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా టూల్సును అందించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ట్రిప్మెన్లకు సరిపడ రెస్ట్ సెల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రెస్ట్ హాల్లో దుమ్ము ధూళి, కోతుల బెడద ఉన్నందున పాడైపోయిన విండోస్ ను తొలగించి కొత్త కిటికీలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు విన్న ఓసిపి 3 గని మేనేజర్ భరత్ కుమార్ మాట్లాడుతూ సత్వరమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఓసిపి త్రీ కి చేరుకున్న వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ గారి వెంట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించుటకై కార్మి కులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కదం తొక్కారు. ఈ కార్యక్ర మంలో ఐ ఎన్ టి యు సి జాయింట్ సెంటర్ సెక్రటరీ దశరథం గౌడ్, కేంద్రనాయకులు సాలిగామ మల్లేష్ తో పాటు ఇతర కేంద్ర, డివిజన్ నాయకులు సంపత్ రెడ్డి, రవీందర్,భీముని సత్యనారా యణ, కొక్కిరాల శ్రీనివాస్,ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, ఇట్ల శ్రీనివాస్, వేల్పుల తిరుపతి రెడ్డి,గుర్రం రవి,మల్లికార్జున్, పెగడపల్లి శ్రీను, గాజుల రామచందర్, పోచంపల్లి మధు ,చేరాలు, జనార్దన్ రెడ్డి తో పాటు తదితర కార్మికులు ఉన్నారు.

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: గత నెల 23 న హైదరాబాద్ లోని జింకనా మైదానంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ 200 మీటర్ ల పరుగు పందెం లో పెద్దపల్లి జిల్లా కు చెందిన హిందీ ఉపాధ్యాయులు కిషోర్ కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 28 న ధర్మ శాలలో జరిగే జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొననున్నట్లు కోచ్ మహేందర్ రెడ్డి పేర్కొంటూ అభినందించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వృత్తి రీత్యా కరీంనగర్ లో ఉంటున్న స్వంత జిల్లా పెద్దపల్లి వాసి కావడంతో పాటు పోటిల్లో సైతం పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటిల్లో బంగారు పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేసారు. దింతో పాటు పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్, పెన్సిల్ ఆర్ట్స్, స్పోర్ట్స్ లలో సమయం ఉన్నపుడు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం





పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవంను ఆర్య వైశ్య భవన్ లో ఎంతో ఉత్సాహంగా, అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ లు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ అక్షర గణిత అష్టావధాని పుల్లూరి ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు, పాఠశాల లక్ష్యాలు, పోషకుల ప్రోత్సాహం తదితర అంశాలను పాఠశాల వార్షిక నివేదిక రూపంలో చదివి వినిపించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ జీవితంలో గణితం అనేది చాలా ముఖ్యమైన భాగమని, అది మన జీవితంతో అనుసంధానించబడి ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలు ఏదైనా పదం లేదా వాక్యం చెప్పగానే అందులోని అక్షరాల సంఖ్యని రకీమని చెప్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల ద్వారా గత 18 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తూ ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది, వారికి ఉజ్జ్వల భవిష్యత్ ని అందించడంలో సహాయ సహకారాలు అందిస్తున్న గౌరవ పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు వీరి సృజనాత్మకతకు అద్దం పట్టాయి. ప్రతి నృత్యం ఉత్సాహాన్ని నింపింది, ప్రతి పాట హృదయాలను హత్తుకుంది. నాటిక ద్వారా సామాజిక సందేశాన్ని అందించారు. క్లాసికల్, ఫోక్, వెస్టన్ నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధమైన వాతావరణా న్ని సృష్టించాయి. విద్యార్థుల ప్రతి అడుగులోనూ అద్భుతమైన శ్రమ, నైపుణ్యం కనిపించాయి. కార్యక్రమం చివర్లో ప్రిన్సిపాల్ విజయ్, విద్యార్థినీ విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ వేడుక విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో రజియుద్దీన్, లింగేశ్వర్, సృజన, స్రవంతి, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డులను ఏపీకి బదిలీ చేయండి

## ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని వినతి పత్రం

నరసరావుపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలంగాణలో పనిచేస్తున్నటువంటి హోంగార్డులను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని కోరారు. సోమవారం పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ ఏకా. మురళి కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేలమంది హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హోంగార్డులుగా సెలెక్ట్ అయి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనే ఉండి పోవాల్సి వచ్చిందని వారంతా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలను ఉద్యోగాలను వారి స్థానికతను బట్టి మార్చడం జరిగిందని కానీ హోంగార్డులను మాత్రం మార్చలేదని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండగా వారి కుటుంబాలు ఇక్కడే ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంతమంది హోంగార్డుల పిల్లలు తెలంగాణలోనే చదువుకుంటున్నారని వారు భవిష్యత్తులో స్థానికతను కోల్పోవలసి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా సొంత రాష్ట్రానికి రావాలని వారు తాపత్రయపడిన రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని, తెలంగాణ ప్రభుత్వం బదిలీలకు అభ్యంతరం లేదని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు. హోంగార్డులకు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలలో వింత పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కే మల్లికార్జున్, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

## 10వేలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్‌ను పట్టుకున్న అధికారులు

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: రూ. 10 లంచం తీసుకంటూ ఓ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కన సంఘటన నిజామాబాద్‌లో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజు సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# హైదరాబాద్‌కు వచ్చిన మేధా పాట్కర్

## ఆమెను అడ్డుకుని పంపించివేసిన పోలీసులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ చాదర్‌ఘాట్‌లో ఒక ఇంటికి వచ్చారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆమె ఉన్న ఇంటి వద్దకు వచ్చారు. అయితే ఆమె మూసీ సుందరీకరణ ప్రాంతానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో పోలీసులు మేధాపాట్కర్‌ను అదుపులోకి తీసుకొని పంపించివేశారు. తాను తన ఫ్రెండ్స్ ఇంటికి మాత్రమే వచ్చానని మేధాపాట్కర్ చెప్పినా పోలీసులు వినలేదు. ఈ ప్రాంతంలో ఉండవద్దంటూ ఆమెను పోలీసులు పంపించి వేశారు. అంతేకాకుండా ఆమెను అదుపులోకి తీసుకుని అనేక ప్రశ్నలు వేశారు. ఈ ప్రాంతంలో ఎవరూ ఉండకూడదని వెళ్లిపోవాలన్నారు. కాగా నర్మదా బచావో అనే నినాదంతో మేధాపాట్కర్ ఓ పర్యావరణ ఉద్యమాన్ని చేపట్టారు. ఆ ఉద్యమంలో భాగంగా ఆమె హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# బిజీ కొత్తూరు పంపు హౌస్ ను సందర్శించిన మంత్రి తుమ్మల

-స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు పాయం, జారే ఆదినారాయణ





పినపాక, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: అశ్వాపురం మండల పరిధిలోని కుమ్మరిగూడెం గోదావరిపై ఉన్న ఆనకట్టు, బీజీ కొత్తూరు పంప్ హౌస్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే, నీటి వనరుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటై నిలవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ పార్టీలకు చెందిన రాజ్యసభ, లోక్ సభ సభ్యులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా విడుదల చేసిన నీరు ఈరోజు సాయంత్రం నాటికి వైరా రిజర్వాయర్‌ను చేరుకుంటుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా, పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక, బూర్గంపాడు మండలాలకు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీరు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. తదనంతరం, బాహుబలి మోటార్ ద్వారా విడుదల అవుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి, ప్రాజెక్ట్ పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక , అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఓరుగంటి బిక్షమయ్య , పిరినాకి నవీన్, దుర్గంపూడి కృష్ణారెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు, సీతారామ ప్రాజెక్టు ఎస్ఈ, డి ఇ ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,



# ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**- భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు**

**- మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ**





పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 3: ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశా ఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందు కు గల అవకాశాల ను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తు న్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్



ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు.ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు. అయితే సినిమాలకి కాస్త దూరంగా ఉంటున్న కిమ్ శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర ఫొటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ప్రస్తుతం కిమ్ శర్మ వయసు 44 ఏళ్లు వయస్సు ఉంటుందని, ఈ వయసులోనూ ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను కట్టిపడేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైన ఈ వయస్సులోను కిమ్ శర్మ ఇలా రెచ్చగొడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే





పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

# ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను



దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.

# హీరోయిన్‌గా మారిన చైల్డ్ ఆర్టిస్ట్





సినీరంగంలోకి బాలనటీనటులుగా అడుగుపెట్టి అడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకున్న తారల గురించి చెప్పక్కర్లేదు. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకున్నారు. అతి తక్కువ సమయంలోనే ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. కానీ ఆ తర్వాత చదువుల కోసం సినిమాలకు దూరమై.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. తెలుగు కంటే ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ సినిమాతో ఆమెకు మరింత గుర్తింపు వచ్చింది. ఆమె మరెవరో కాదు.. యువీనా పార్థవి. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే కోలీవుడ్ స్టార్ హీరోస్ అందరి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసింది. అమాయకపు మాటలు, అల్లరి చేష్టలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. చదువుల కోసం చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న యువీనా.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు కథానాయికగా వెండితెరపై సందడి చేస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది యువీనా. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోస్, ట్రెడిషనల్ పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు క్రేజీ ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన ఈ అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో నెట్టింట అరాచకం సృష్టిస్తోందంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది యువీనా.

# హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్



వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.